
కథ

# మాయలోడు... ఆ కృష్ణుడు

సి. అంకిత్




మొదటి నుంచి అంతా తేడానే...
అందరూ తెల్లగా బొద్దుగా ఉంటే-
కృష్ణుడు మాత్రం నల్లగా వుండేవాడు.
అందరి శరీరాలు చెక్కినట్లు వుంటే,
కృష్ణుడిది మాత్రం వెన్నతో చేసినట్లు
ఉండేది.

నాకేం నేను అందంగానే ఉంటాను.
అమ్మాయిలు నన్ను దొంగ చూపులు చూస్తూ
ఉంటారు. కాని కృష్ణుడు అంటే మాత్రం
అదేం ఇష్టమో..పడి ఛస్తారు! అనుకుని
మాత్రం ప్రయోజనమేముంది.
'గొల్లభామ'లు మంట వైపే
వెళ్తాయి,దాంట్లోనే పడతాయి.

ఏ మాటకామాట చెప్పుకోవాలి. మనసులో
ఎన్ని తిట్టుకున్నా, ఎంత ప్రయత్నించినా
చివరకు గెలుపు మాత్రం అతనిదే!
తలుచుకుంటేనే అదోలా ఉంటుంది.
అందరం కలిసి ఆలమందలను మేపటానికి
వెళ్ళేవాళ్ళమా... అక్కడ పిల్లనగ్రోవి
పోటీలు... అందరిలోనూ నా పిల్లనగ్రోవే
శ్రేష్టం. మధురంగా పలికేది. పోటీకి ఎవ్వరూ
వచ్చేవారు కాదు. ఒక రోజు పోటీ అంటే
పోటీ అనుకున్నాం.

# జీవనమార్గం



తారల జీవనగమనం ఇప్పుడు మారిపోయింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కి వారిప్పుడు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. హేమమాలిని తనయ ఈషా డియోల్ ఈమధ్య చాలా చురుగ్గా, అందంగా కన్పించడంతో కారణం ఏంటని ఆరా తీస్తే ఆమె దినచర్య ఇందుకు కారణమని తెలిసింది. మసాలా ఛాయ్‌తో ప్రారంభమయ్యే ఆమె దినచర్య ఆహారంలో తాజా కూరగాయలు, పళ్ళు, ఆమ్లెట్‌లతో ముగుస్తుంది. రోజూ ఆహారంలో ఇవన్నీ వుండాల్సిందే. అంతేకాదు బ్రౌన్ బ్రెడ్ ఆమెకి బాగా ఇష్టమైన ఆహారం. అంతకంటే అన్నం అంటే ఆమెకి మరీ ఇష్టంట. ఎంత ఆకలేసినా పళ్ళు తినడం, బాగా నీరు తాగడం ఆమె అందం రహస్యం. పైగా తల్లి జీవన మార్గమే తనకి ఆదర్శం అంటోంది. డ్రీమ్‌గర్ల్‌గా ఇప్పటికీ జనం నీరాజనం అందుకుంటున్న హేమమాలిని తన కూతురు కూడా తనలాగే వుండాలనుకోవడంలో అతిశయోక్తి లేదు.

కృష్ణుడు రావాలని పట్టుబట్టా! రానంటాడే. అతనిది పాత పిల్లనగ్రోవి, వాయువే సరిగ్గా పోదు. అందుకే పోటీ అంటే భయమని నాకు తెలుసు. ఎంతో కవ్వించాను, ససేమిరా అన్నాడు. ఆ రోజు నా గర్వం చూడాలి.. సాయం సంధ్య వేళ అందరం తిరిగి వచ్చేశాం.

కృష్ణుడు అతి మధురంగా పిల్లనగ్రోవి వాయించేడుట అని ఎవరో అంటున్నారు. నాకు చిర్రెత్తుకొచ్చింది. కాలు దువ్వి కవ్వించినా పోటీకి రాని వాడికి బహుమతి ఎలా వస్తుంది? అందరితోను వాదించా, అదేంటో.. అందరూ విన్నామంటారు. మాయలోడు అనుకున్నా.. ఏం చేయగలను. ఇప్పటికీ అది చిక్కుముడిలాగే ఉండిపోయింది.

***

చిన్నప్పుడేం చూసేవారు. పెద్దయిన తర్వాత అతని లీలలు.. మాములుగా కుండలు పెట్టుకొని నడిచే గొల్లభామలు కృష్ణుడు వస్తున్నాడంటే వయ్యారాలు పోయేవారు. అందరి కళ్ళు అతని కోసమే వెతికేవి. సిగ్గు..సిగ్గు..కృష్ణుడు చూస్తే చాలని చెప్పుకునే వారు కూడా ఒకరా.. ఇద్దరా.. ఎంత మందని చెప్పనూ? కొందరి జడలాగి పోయేవాడట, మరికొందరి నడుము చుట్టూ చెక్కిలిగింతలు పెట్టేవాడట, మరికొందరి బుగ్గలు గిల్లేవాడట, కాని ఎవ్వరికీ కనిపించేవాడు కాదట. కాకమ్మ కథలు చెప్తున్నారనుకొనేవాడిని.. ఒట్టు పెట్టే వారు..భ్రాంతి అనుకునేవాడిని. అంతకన్నా చెప్పటానికి తర్కమేముంటుంది? ఇదంతా పెళ్లికాని కన్యల సంగతి. ఇక పెళ్ళైనవాళ్ళ సంగతి ఏం చెప్పనూ? ఎవ్వరినీ కాపురాలు చేయనిచ్చేవాడు కాదు. కాపురాల్లో కృష్ణుడి గోలే. 'కనుసైగ చేసిన చాలు మురియు పారిజాతాలు' అని పాటలు పాడుకునేవారు. పారిజాతాలు ఎందుకు మురిసిపోతాయో ఇప్పటికి నాకర్థం కాదు. మీకో రహస్యం చెప్తాను. కృష్ణుడంటే మగాళ్లందరికి కోపం, అసూయే, కాని ఆ కోపమంతా కృష్ణుడిని చూస్తే చాలు కరిగిపోయేది... ఓ చిరునవ్వు చాలు..లోకమంతా మరిచిపోవటానికి.. చెట్టు కింద కూర్చుని కబుర్లు చెబుతుంటే ప్రపంచమే తెలిసేది కాదు. కాలం కరిగిపోయేది. కృష్ణుడు ఏం చెప్పాడు.. అంటే ఒక్క ముక్క గుర్తుండేది కాదు.. అందరూ అతని మొహాన్నే చూస్తు కూర్చునే వారు. ఆ.. ఊ..లు తప్ప- మరో మాటే లేదు. మగ వాళ్ళకి మోహమేమిటో అనుకునేవాడిని. ఎంతైనా కృష్ణుడు మాయలోడు.

***

కృష్ణుడి పెళ్లిట. ఊరంతా చుట్టాలే, అందరూ పేరంటాలే. ఆడ, మగ లేదు. చిన్నా పెద్ద లేదు. చివరకు కళ్లాల్లో పశువులు కూడా పెళ్లిపెద్దలే. అయినా పశువుల కాపరి పెళ్లికి జంతువులు పెళ్లిపెద్దలు కాకుండా ఎలా వుంటాయి చెప్పండి. ఇక్కడ ఇంకో రహస్యం చెప్పాలి. కృష్ణుడి కన్నా రాధ పెద్దది, అందంగా ఉంటుంది. పైగా అత్త వరస కూడా. లోకంలో ఆస్తిపరులే లేనట్లు, అందగాళ్లే కరువైనట్లు, పోయి పోయి ఆ కృష్ణుడినే పెళ్లి చేసుకోవాలా? ఆ ఐదు రోజుల పెళ్లి భలే సంబరంగా జరిగింది. మంగళవాయిద్యాలు, ముత్తైదువుల మంగళహారతులు, విందులు, కుర్రాళ్ల కర్రసాములు, గంగిరెద్దుల విన్యాసాలు.. ఒకటేమిటి రంగరంగ వైభవమే. పెళ్లికి రానని భీష్మించుకుని కూర్చున్నా, స్నేహితులొచ్చి బతిమాలారు. అగర్భ శత్రువు పెళ్లికి రానన్న.. అందరు వెళ్ళిపోయారు. ఇంట్లోనే కూర్చున్నా ,కాని మనసంతా పెళ్లిపైనే..రాత్రంతా అవే కలలు, అంతా కళ్లకి కటిగ్నట్లే. మర్నాడు అందరం చెట్టుకింద కూర్చున్నాం. అక్కడ కూడా పెళ్లి ముచ్చట్లే, ఇంటికెళ్ళేటపుడు చెప్పారు. మొత్తం పెళ్లినంతా కళ్లకు కట్టినట్లు వర్ణించానుట. వాళ్ళు చూడని సంగతులెన్నో చెప్పానుట. ''అమ్మ దొంగా! మాకు చెప్పకుండా దొంగతనంగా వచ్చి పెళ్లంతా చూశావా?''అన్నారు. నాకు అయోమయం.. కావాలంటే మా అమ్మనడగమన్నా.. నా పిచ్చికాని అమ్మెక్కడుంది. పెళ్లికే వెళ్లిపోయింది. నా మీదొట్టు, నేను పెళ్లికి వెళ్లనే లేదు. కాని ఆ విషయాలన్నీ ఎలా తెలిసాయో ఇప్పటికీ నాకు తెలియదు. ముందే చెప్పానుగా.. ఎంతైనా కృష్ణుడు మాయలోడని.

***

ఎంత మాయ.. ఎంత మాయ. ఎవరినైతే కలవకూడదనుకున్నానో, కనీసం ఎదురు పడకూడదనుకున్నానో.. అలాంటి కృష్ణుడు పొలం గట్టున నడుస్తుంటే- హఠాత్తుగా ప్రత్యక్షమయాడు. నన్ను పట్టుకోవటానికి ఏ చెట్టు కొమ్మ మీదో దాక్కొని ఉంటాడు. కళ్ళ ఎదుటకు వస్తే-కాదు పొమ్మంటామా! కావాలని వస్తే కుదరదంటామా? మాటా,మాటా కలిపాడు. ఏవో కబుర్లు, మైకం కమ్మినట్లు. మనస్సులో ఉన్నదంతా విప్పేసా.. గట్టిగా తిట్టేశా. ఎందుకో తెలియదు సావధానంగా అంతా విన్నాడు. గట్టిగా కౌగిలించుకున్నాడు. అంతే- అదో మధుర ప్రపంచం. అలౌకికానందం, అనిర్వచనం. ఎలా వచ్చాడో అలాగే వెళ్లిపోయాడు. నాకా కాలం తెలియదు. అతి కష్టం మీద ఇంటికి వెళ్లా. ఆ ప్రపంచంలోనే ఉండిపోవాలనే వెర్రి కోరిక. సాయంత్రం స్నేహితులొచ్చారు. నా పరిస్థితి చూశారు. ఏమయిందన్నారు. జరిగింది చెప్పా. గొల్లున నవ్వారు. కృష్ణుడు మధ్యాహ్నమంతా మాతోనే ఉంటే, నీ దగ్గరకు ఎలా వచ్చేడన్నారు, నా మాటలు విన్నాడన్నారు. మాతోటి కూర్చుని కబుర్లు చెప్పాడన్నారు. అదెలా సాధ్యమో ఇప్పటికీ అర్థం కాదు. ఆలోచిస్తే తెలిసింది కృష్ణుడు మాయలోడని. మనసుతో ఆడుకునే మాయలోడని.